**Report on**
**Rally organized by Women's Studies Centre and Department**
**In collaboration with Centre for Women's Safety and**
**All other Departments of SPMVV, Tirupathi**

**Dt: 27.07.2023**

Women's Studies Centre and Department in collaboration with Centre for Women's Safety and all other Departments organized Rally against heinous sexual assault of Manipur women. Prof.K.Anuradha, Dean, SSSH&M addressed the purpose of Rally that all the students and staff of SPMVV will do rally against to the Manipur women. Prof.D.Bharathi, Vice Chancellor of SPMVV flggedoff the rally. She felt such crimes should be resisted by the society. Prof.N.Rajani, Registrar of SPMVV expressed her feelings about it is very pity that happened for the Manipur Women damaging the Women's Self respect. Then all the students and staff did rally from the NTR statue of Administration building to the Balaji colony.Prof. Sujatha, School of Sciences, Prof. Aruna, Dept.of Home Science, Prof.M.Mamatha, Sericulture, Prof. Shara Sarojini, Physical Education Dr.P.Neeraja, Asst.Professor, Incharge Head of the Women's Studies Centre and Department etc, were participated in the rally.







**Prof.D.Bharathi Flagging off the Rally**





**Prof.K.Anuradha, Dean, SSSH&M, addressing the Gathering on Manipur Event**





**Rally from SPMVV to Balaji Colony by the staff and the students**







**Candle lightening by the Staff and Students against Manipur incident**

## మణిపూర్ ఘటన హేయమైన చర్య




ర్యాలీ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

**తిరుపతి సిటీ:** మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘటన హేయమైనదని పద్మావతి మహిళాయూనివర్సిటీ వీసీ డి భారతి తెలిపారు. యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు గురువారం పరిపాలనా భవనం నుంచి బాలాజీ కాలనీ కూడలి వరకు చేపట్టిన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ నాగరికత కొత్త పుంతలు తొక్కుతున్న నేటి సమాజంలో మహిళలపై లైంగిక దాడి, హింస చోటుచేసుకోవడం శోచనీయమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రిజిస్ట్రార్ రజని మాట్లాడుతూ మహిళలపై అమానవీయ సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. అనంతరం విద్యార్థులు పరిపాలనా భవనం ముందు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

## మణిపూర్ ఘటన హేయం



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూలై 27: మణిపూర్ ఘటన హేయమైందని పద్మావతి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతి పేర్కొన్నారు. ఘటనను నిరసిస్తూ నగరంలో పద్మావతి యూనివర్సిటీ విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ నుంచి వెస్ట్ చర్చి, బాలాజీ కాలనీ వరకూ ఈ ర్యాలీ సాగింది. వీసీ మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించడం బాధాకరమన్నారు. సాంకేతికత, నాగరికత పెరుగుతున్నప్పటికీ మహిళలపై అత్యాచారాలు, హింస గర్హనీయమన్నారు. ఇలాంటి అరాచకాల్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని మాట్లాడుతూ స్త్రీని గౌరవించాల్సిన దేశంలో ఇలాంటి ఘటన బాధాకరమన్నారు.

## అరాచకాలను ప్రతిఘటించాల్సిన బాధ్యత అందరిదీ

**మహిళా వర్సిటీ(తిరుపతి):** సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వీసీ డి.భారతి పేర్కొన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘటనకు నిరసనగా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, విభాగం, ఉమెన్ సేఫ్టీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. వర్సిటీ పరిపాలనా భవనం ముందు వీసీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. వర్సిటీ పరిపాలనా భవనం నుంచి ఎస్వీనగర్ మీదుగా బాలాజీ కాలనీ, జ్యోతిరావ్ పూలే విగ్రహం వరకు ర్యాలీ సాగింది. వర్సిటీ పరిపాలనా భవనం ముందు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ రజని, డీన్ అనురాధ, సైన్సెస్ డీన్ సుజాత, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభంలో వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని, అధ్యాపకులు, విద్యార్థినులు

## మణిపూర్ ఘటనపై విద్యార్థినుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా వర్సిటీ విద్యార్థులు

**తిరుపతి(రూరల్),జూలై27( ప్రభ న్యూస్):** శ్రీ పద్మావతి [illegible]

# మణిపూర్ ఘటన నిరసిస్తూ మహిళా వర్సిటీలో ర్యాలీ



**క్యాంపస్ :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం విభాగం, ఉమెన్ సేఫ్టీ సెంటర్ ఇతర శాఖలు సంయుక్త ఆధ్వర్యంలో మణిపూర్ మహిళలపై జరిగిన దాడుల ఘటన పై నిరసనగా విశ్వవిద్యాలయంలోని అధ్యాపకులు ,విద్యార్థులు గురువారం పరిపాలన భవనం ముందు నుంచి ర్యాలీ ప్రారంభించారు. వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య డి. భారతి , రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, ఆచార్య కె. అనురాధ హ్యూమానిటీస్ డీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ భారతి మాట్లాడుతూ మణిపూర్లో మహిళలపై జరిగిన ఈ అమానుష చర్య హేయ మైనదని, వర్సిటీ దీనిని తీవ్రంగా ఖండిస్తోందని, సాంకేతికత ,నాగరికత పెరుగుతున్నప్పటికీ మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, హింసలు మాత్రం రోజురోజుకీ పెరుగుతున్నాయని తెలిపారు .ఇలాంటి అరాచకాల్ని ప్రతిఘటించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరి పైనా ఉందని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రజిని మాట్లాడుతూ మణిపూర్ లో మహిళల పట్ల అమానవీయంగా ప్రవర్తించారని భావోద్వేగం వ్యక్తపరిచారు. సోషల్ సైన్స్ డీన్,ఆచార్య కె.అనురాధ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి బాధ్యులని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహిళలకి తగిన భద్రతా చర్యల్ని చేపట్టి శాంతిభద్రతలు నెలకొల్పాలని పిలుపునిచ్చారు. పరిపాలనా భవనం నుండి మొదలైన ఈ ర్యాలీ విద్యార్థుల నినాదాల తో జ్యోతి రావు పూలే విగ్రహం వరకూ కొనసాగింది. అనంతరం పరిపాలనా భవనం ముందు కొవ్వొత్తులతో నిరసన వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో, సైన్స్ డీన్, ఆచార్య సుజాత, సావిత్రి, . ఆచార్యులు, మమత, అరుణ, సారాసరోజిని, సీతాకుమారి, మహిళా అధ్యయన విభాగాధిపతి డా. నీరజ, మహిళా అధ్యయన కేంద్ర, విభాగ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రేపు కవి సమ్మేళనం

**తిరుపతి సిటీ :** మణిపూర్ బాధిత ప్రజలకు సంఘీభావంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అభ్యుదయవాదులు హాజరుకావాలని యువశ్రీ మురళి, నెమిలేటి కిట్టన్న ఓ ప్రకటనలో తెలిపారు.

# *SPMVV HOLDS RALLY AGAINST MANIPUR INCIDENT*

HANS NEWS SERVICE
TIRUPATI



SPMVV V.C Prof D Bharathi, Registrar Prof N Rajani and others leading the rally against Manipur incident, in Tirupati on Thursday.

THE faculty and students in Women's Studies Centre in collaboration with other departments of Sri Padmavati Mahila Visvavidyalayam (SPMVV) staged a rally on Thursday condemning the heinous sexual assault against innocent women in Manipur state. The rally started from the NTR statue in the campus and culminated at Jyothirao Phule statue at Balaji Colony.

SPMVV Vice Chancellor Prof D Bharathi flagged off the rally and condemned the Manipur incident. She felt that such crimes should be resisted by everyone in the society. Registrar Prof N Rajani said that it was a pity that such a crime took place in the country where women receive high respect.

Social Science Dean Prof K Anuradha demanded immediate action against the culprits and provided security to women. The students raised slogans all along the route. Sciences Dean Prof Sujatha, Prof Savithri, Prof Mamatha, Dr Neeraja and others took part in the rally.

# SPMVV students condemn sexual assault in Manipur

Tirupati: Condemning the heinous sexual assault against the women in Manipur, the Women's Studies Centre in association with other departments of Sri Padmavati Mahila VisvaVidyalayam (SPMVV) took out a rally in the university premises on Thursday